PRGI REGN NO: APTEL/26/A3695

నేటి మినిట్ టు మినిట్

తెలుగు దిన పత్రిక

NETI MINUTE TO MINUTE

TELUGU DAILY

సంపుటి: 01 సంచిక :108 ఎడిషన్ : అనంతపురము మరియు సత్యసాయి జిల్లా, తేది : శనివారం - 03 అక్టోబర్ 2026, పేజీలు -4 వెల 1/-

VOLUME:01 ISSUE:108 EDITION: ANANTHAPURAMU, SATHYA SAI DIST. DATE: SATURDAY 03 OCTOBER 2026 PAGES: 04 RS:01/

గాడ్సే భావజాలాన్ని తిప్పికొట్టాలి

గాంధీ ఆశయాల స్ఫూర్తితోనే మా పాలన

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

గాంధీ భవన్‌లో గాంధీ జయంతి వేడుకలు

హైదరాబాద్, అక్టోబర్ 02(ఆర్ఎన్ఏ):



హైదరాబాద్, అక్టోబర్ 2(నేటి మినిట్ టు మినిట్):
గాంధీ జయంతిని పురస్కరించుకుని జాతిపిత మహాత్మా గాంధీకి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఘన నివాళులర్పించారు. గాంధీజీ ఆశయాల స్ఫూర్తితోనే రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, వివక్ష లేని సమాజ నిర్మాణమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. గాడ్సే భావజాలాన్ని వ్యాప్తి చేస్తూ, స్వాతంత్ర్య ఉద్యమ మిగతాది 2లో...

గాంధీ ఆరాధించిన రాముడు ధనికుల దేవుడా

కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై బండి సంజయ్ ఫైర్

గాంధీ ఆశయాలను ప్రధాని మోదీ నెరవేరుస్తున్నారని, నిజమైన వారసులు బీజేపీయేనని వ్యాఖ్య

ఖైరతాబాద్ ఉపఎన్నికలో హిందూ ఓట్లను ఏకం చేసి బీజేపీని గెలిపిస్తామని ధీమా



హైదరాబాద్, అక్టోబర్ 2(నేటి మినిట్ టు మినిట్):
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శుక్రవారం గాంధీ జయంతి వేడుకల సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జమ్మికుంటలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి మిగతాది 2లో...

మీరు నా ఆరాధ్య దైవం

మోదీతో అంటూ స్మిత్ భావోద్వేగం

ఫైదుబాయ్ హీరో పైలట్ స్మిత్ మచ్ఛర్‌కు ఫోన్ చేసిన ప్రధాని మోదీ

స్మిత్ ధైర్యసాహసాలను కొనియాడి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష

దాడి సమయంలో హనుమాన్ చాలీసా పఠించానని ప్రధానికి వివరించిన పైలట్

వైద్య సహాయంతో పాటు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చిన ప్రధాని



కరవుసీమ ఇకపై కనకసీమ



మదనపల్లెలో "గ్లోబల్ హార్టికల్చర్ హబ్ - ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్" శంకుస్థాపన

సాగునీరు అందిస్తే సీమ రైతులు బంగారం పండిస్తారన్న చంద్రబాబు

మూడేళ్లలో 36 ప్రాజెక్టులు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని వ్యాఖ్య



మదనపల్లె 2(నేటి మినిట్ టు మినిట్):
కరవుపీడిత రాయలసీమ తలరాతను, రూపురేఖలను మార్చేందుకు గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌ను తీసుకొచ్చామని, ఈ ప్రాంతాన్ని ఫ్రూట్ బౌల్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 2లో...



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి హరీశ్ రావు లేఖ

టీజీ ట్రాన్స్‌కోలో 26 శాతం వాటాల విక్రయాన్ని ఆపాలని వినతి

ఇది విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు తొలి అడుగని ఆందోళన

కాంగ్రెస్ జాతీయ విధానాలకు ఇది విరుద్ధమని లేఖలో ప్రస్తావన

హైదరాబాద్, అక్టోబర్ 2(నేటి మినిట్ టు మినిట్):
తెలంగాణలోని కీలక విద్యుత్ రంగ సంస్థల్లో వాటాల విక్రయం లేదా ప్రైవేటీకరణ ప్రయత్నాలను అడ్డుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి లేఖ రాశారు. టీజీ ట్రాన్స్‌కోలో 26 శాతం వాటాలను ఐపీఓ మిగతాది 2లో...

కొడంగల్‌లో సభ పెడతాం

రేవంత్ కు చెమటలు పట్టిస్తాం

ఖైరతాబాద్ లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

తలసాని శ్రీనివాస్ యాదవ్ తీవ్ర వ్యాఖ్యలు



హైదరాబాద్, 2(నేటి మినిట్ టు మినిట్):
తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయ పోరు మరింత తీవ్రమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లోనే భారీ బహిరంగ సభ నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాల్ విసురుతామని బీఆర్ఎస్ ప్రకటించింది. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి మిగతా 2లో...

రాష్ట్రంలో విద్యుత్ కొరత ఉండదు

19,000 మెగావాట్ల విద్యుత్ కొనుగోలు

కరవు పరిస్థితులపై ప్రతిపక్షాలు ఆనందం

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భరోసా



హైదరాబాద్, అక్టోబర్ 2(నేటి మినిట్ టు మినిట్):
తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా ప్రజలకు నిరంతరాయంగా సరఫరా అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భరోసా ఇచ్చారు. కరెంట్ కష్టాలు తలెత్తకుండా ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న అనంతరం, నల్గొండలోని తన క్యాంప్ కార్యాలయంలో మిగతాది 2లో...

డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా అల్పాహార పథకం

పాఠశాలల్లో అల్పాహార పథకం.. సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

సెంట్రలైజ్డ్ కిచెన్ల ఏర్పాటుకు హరేకృష్ణ ఫౌండేషన్‌తో ఒప్పందాలు

నాగర్‌కర్నూల్, వికారాబాద్‌లలో వంటశాలల కోసం ముందుకొచ్చిన ప్రైవేటు సంస్థలు

నవంబర్ 30 కల్లా ఏర్పాట్లు పూర్తి చేయాలని సీఎం రేవంత్ ఆదేశం

ఆహార నాణ్యత కు కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయాలని సూచన



హైదరాబాద్, అక్టోబర్ 2(నేటి మినిట్ టు మినిట్):
ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం అమలు చేయనున్న అల్పాహార పథకం ఏర్పాట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేగవంతం చేశారు. డిసెంబర్ 9వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రారంభించేందుకు వీలుగా నవంబర్ 30 నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ పథకంలో భాగంగా సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు సంబంధించిన ఒప్పందాలు నేడు ముఖ్యమంత్రి సమక్షంలో జరిగాయి.
జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో, అత్యాధునిక వంటశాలల ఏర్పాటుకు హరేకృష్ణ ఫౌండేషన్‌కు మిగతాది 2లో...

హాకీలో స్వర్ణం

44 ఏళ్ల నిరీక్షణకు తెరదించిన మహిళల హాకీ టీమ్

ఆసియా గేమ్స్ మహిళల హాకీలో భారత్‌కు స్వర్ణ పతకం

ఫైనల్లో చైనాపై 1-0 తేడాతో ఉత్కంఠభరిత విజయం

2028 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత సాధించిన భారత్



న్యూఢిల్లీ, అక్టోబర్ 2(నేటి మినిట్ టు మినిట్):
భారత మహిళల హాకీ జట్టు అద్భుతం చేసింది. ఏళ్ల తరబడి ఊరిస్తున్న ఆసియా గేమ్స్ స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది. ఏకంగా 44 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ శుక్రవారం జరిగిన ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ చైనాను ఓడించి పసిడి పతకాన్ని ముద్దాడింది. ఈ చారిత్రాత్మక విజయంతో భారత క్రీడా ప్రపంచంలో సంబరాలు అంబరాన్నంటాయి.అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టు 1-0 తేడాతో చైనాపై గెలుపొందింది. ఆట తొలి క్వార్టర్‌లోనే లాల్‌రెమ్‌సియామి హ్మార్జోతే అద్భుతమైన ఫీల్డ్ గోల్ చేసి భారత్‌కు ఆధిక్యాన్ని అందించింది. మిగతాది 2లో...

గాడ్సే భావజాలాన్ని తిప్పికొట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

చరిత్రను వక్రీకరించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ప్రతి ఒక్కరూ ఐక్యంగా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఆయన శ్రద్ధాంజలి ఘటించారు. సత్యం, అహింస, శాంతి మార్గాల ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేలా చేసిన గాంధీజీ ఆశయాలు సదా స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గాంధీజీ చూపిన మార్గంలోనే తమ ప్రభుత్వం పయనిస్తోందని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా విద్యార్థులందరికీ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించాలనే ఉద్దేశంతో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. వివక్షకు తావులేని సమసమాజ నిర్మాణమే ప్రజా పాలన అంతిమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

రాష్ట్రంలో విద్యుత్ కొరత ఉండదు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఇతర రాష్ట్రాల నుంచి 19,000 మెగావాట్లకు పైగా విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో సుమారు ఐదు గంటల పాటు విద్యుత్, కరవు పరిస్థితులపైనే కూలంకషంగా చర్చించినట్లు తెలిపారు. గతంలో తాను సబ్‌స్టేషన్లలోని లాగ్‌బుక్‌లను తనిఖీ చేసినప్పుడు, కొందరు ఆపరేటర్లు విద్యుత్ సరఫరాలో జరుగుతున్న వ్యత్యాసాలను అంగీకరించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. సింగరేణి బొగ్గు లింకేజీ, నైనీ బ్లాక్ సమస్యలను సత్వరమే పరిష్కరించి, బొగ్గు సరఫరాను పునరుద్ధరించేలా ప్రత్యేక దృష్టి సారించమన్నారు. నల్గొండ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి ద్వారా నియోజకవర్గానికి 5,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులు నెలకొనడంపై ప్రతిపక్షాలు రాజకీయానందం వ్యక్తం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులే విజయం సాధిస్తారని కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి హరీశ్ రావు లేఖ

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా విక్రయించి నిధులు సమీకరించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో కాంగ్రెస్ జాతీయ నాయకత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రజాధనంతో నిర్మితమైన టీజీ ట్రాన్స్‌కో, రాష్ట్ర విద్యుత్ సరఫరా వ్యవస్థకు వెన్నెముక వంటిదని హరీశ్ రావు తన లేఖలో పేర్కొన్నారు. వేలాది కిలోమీటర్ల మేర విస్తరించిన విద్యుత్ లైన్లు, హై-వోల్టేజ్ సబ్‌స్టేషన్లతో కూడిన ఈ సంస్థ అత్యంత విలువైన ఆస్తి అని వివరించారు. ట్రాన్స్‌కోలో ప్రైవేట్ వాటాలకు అనుమతినిస్తే, భవిష్యత్తులో టీజీ జెన్‌కో, సింగరేణి, డిస్కమ్‌ల ప్రైవేటీకరణకు కూడా ఇది మార్గం సుగమం చేస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కాంగ్రెస్ పార్టీ 2019 ఎన్నికల మేనిఫెస్టో, 2023 రాయ్‌పూర్ తీర్మానాలకు విరుద్ధమని హరీశ్ రావు ప్రశ్నించారు. వ్యూహాత్మకంగా ప్రాధాన్యత లేని, నష్టాల్లో ఉన్న సంస్థల్లో మాత్రమే పెట్టుబడుల ఉపసంహరణకు కట్టుబడి ఉన్నామని గతంలో కాంగ్రెస్ ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసీ వంటి సంస్థలను ప్రైవేటీకరిస్తుంటే తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్, రాష్ట్రంలో అధికారంలోకి రాగానే అందుకు భిన్నంగా వ్యవహరించడం ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనమని నిలదీశారు. విద్యుత్ సంస్థల యాజమాన్య హక్కులపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.
కాగా, ప్రైవేటీకరణ, వాటాల విక్రయం లేదా పబ్లిక్ ఇష్యూపై ఇప్పటి వరకు ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని టీజీ ట్రాన్స్‌కో వర్గాలు వెల్లడించాయి.

హాకీలో స్వర్ణం



(మొదటి పేజీ తరువాయి)

ఆ తర్వాత చైనా గోల్ కోసం తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ, భారత రక్షణ శ్రేణి గోడలా నిలిచింది. ముఖ్యంగా, గోల్ కీపర్ సవితా పూనియా ఒక కీలకమైన పెనాల్టీ స్ట్రోక్‌ను అడ్డుకుని జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. చివరి నిమిషం వరకు ఆధిక్యాన్ని కాపాడుకున్న భారత అమ్మాయిలు చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేశారు.భారత మహిళల హాకీ జట్టుకు ఆసియా క్రీడల్లో ఇది రెండో స్వర్ణం మాత్రమే. చివరిసారిగా 1982లో న్యూఢిల్లీలో జరిగిన ఆసియా గేమ్స్‌లో భారత్ స్వర్ణం సాధించింది. మళ్లీ ఇన్నేళ్లకు ఆ ఘనతను పునరావృతం చేసింది. ఈ విజయంతో భారత జట్టు 2028లో జరగనున్న లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత సాధించడం మరో విశేషం. ఈ టోర్నీలో అద్భుత ప్రదర్శన కనబరిచిన భారత జట్టు, ఫైనల్‌కు ముందు సెమీఫైనల్లో దక్షిణ కొరియాపై 2-0 తేడాతో గెలిచిన విషయం తెలిసిందే. ఈ చారిత్రాత్మక విజయంపై క్రీడా లోకం హర్షం వ్యక్తం చేస్తోంది. కాగా, తాజా స్వర్ణంతో ఈ ఆసియా క్రీడల్లో భారత్ బంగారు పతకాల సంఖ్య 16కి పెరిగింది.

కొడంగల్‌లో సభ పెడతాం

(మొదటి పేజీ తరువాయి)

తలసాని శ్రీనివాస్ యాదవ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "కొడంగల్‌లో మేము పెట్టబోయే సభతో ముఖ్యమంత్రికి చెమటలు పట్టిస్తాం" అని ఆయన హెచ్చరించారు. సిద్దిపేటలో సీఎం రేవంత్ రెడ్డి సభ ముగిసిన తర్వాత కొడంగల్‌లో బీఆర్ఎస్ సభ ఉంటుందని తలసాని స్పష్టం చేశారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి... బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నియోజకవర్గమైన సిరిసిల్లలో సభ నిర్వహించడాన్ని ఆయన ప్రస్తావించారు. సిరిసిల్ల ఏమైనా పక్క రాష్ట్రంలో ఉందా? అని ప్రశ్నిస్తూ... సిరిసిల్లలో బలప్రదర్శన చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఆ సభ వల్ల సీఎంకు రాజకీయంగా నష్టమే జరిగిందని అన్నారు. ఇదే సందర్భంగా, ఖైరతాబాద్ ఉపఎన్నికపై తలసాని పూర్తి ధీమా వ్యక్తం చేశారు. ఆ ఎన్నికలో బీఆర్ఎస్ వందకు వంద శాతం గెలుస్తుందని జోస్యం చెప్పారు. పార్టీ మారిన దానం నాగేందర్‌పై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, ఈసారి ఓటింగ్ శాతం కూడా పెరుగుతుందని అన్నారు. డబ్బులు ఇచ్చినా ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేయరని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ నుంచి తమ పార్టీ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడాన్ని కూడా తలసాని తప్పుబట్టారు. సభలో తాము చేయని దానికి, బయట జరిగిన వివాదానికి స్పీకర్‌కు ఏం సంబంధమని ఆయన ప్రశ్నించారు.

గాంధీ ఆరాధించిన రాముడు ధనికుల దేవుడా

(మొదటి పేజీ తరువాయి)

నివాళులు అర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గాంధీ వారసత్వం తమదేనని చెప్పుకునే నైతిక అర్హత ఆ పార్టీలకు లేదని ఆయన విమర్శించారు. శ్రీరాముడిని "ధనికుల దేవుడు"గా అభివర్ణించిన కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.నిత్యం 'రామ' నామాన్ని జపించిన గాంధీ ఆరాధించిన రాముడు, కేవలం ధనికులకే దేవుడా, లేక ప్రజలందరి దేవుడా? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నేతలను బండి సంజయ్ ప్రశ్నించారు. గాంధీజీ సత్యం, ధర్మం, న్యాయంతో కూడిన సనాతన ధర్మాన్ని పాటించారని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్, వారసత్వ రాజకీయాలు, అవినీతి, హిందూత్వ వ్యతిరేకత విధానాలతో నడిచే "ఇటలీ నేషనల్ కాంగ్రెస్" అని, దీనిని నడిపిస్తున్నది "డూప్లికేట్ గాంధీ కుటుంబం" అని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజల దృష్టిని మళ్లించేందుకే హిందూ సమాజాన్ని విభజించే కుట్రలు చేస్తోందని విమర్శించారు.మరోవైపు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కూడా బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమై గాంధీ, అంబేద్కర్ వంటి జాతీయ నేతల జయంతి కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఓటమి అనంతరం ప్రజా జీవితానికి దూరమైన కేసీఆర్, ప్రపంచంలోనే అత్యంత అహంకారపూరిత నాయకుడని దుయ్యబట్టారు. గాంధీ కలలు కన్న రామరాజ్యం, స్వచ్ఛ భారత్ వంటి ఆశయాలను ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం నెరవేరుస్తోందని, గాంధీకి నిజమైన వారసులు తామేనని ఆయన స్పష్టం చేశారు.
త్వరలో జరగనున్న ఖైరతాబాద్ అసెంబ్లీ ఉపఎన్నికను ప్రస్తావిస్తూ, ఈ ఎన్నిక రావడానికి కాంగ్రెస్ పార్టీయే కారణమని సంజయ్ ఆరోపించారు. ఆ నియోజకవర్గంలోని 2 లక్షల మంది హిందూ ఓటర్లను విస్మరించి, కేవలం 32,000 ముస్లిం ఓట్లపైనే కాంగ్రెస్ ఆశలు పెట్టుకుందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసినా ప్రజలు వారిని తిరస్కరిస్తారని, ఖైరతాబాద్‌లో హిందూ ఓటర్లను ఏకం చేసి బీజేపీని గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. "డబుల్ ఇంజిన్" సర్కారుతోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి సాధ్యమని ఆయన పునరుద్ఘాటించారు.

మీరు నా ఆరాధ్య దైవం

మోదీతో అంటూ స్మిత్ భావోద్వేగం

న్యూఢిల్లీ,అక్టోబర్ 2(నేటి మినిట్ టు మినిట్):

విమానంలో తోటి పైలట్ దాడిని ఎదుర్కొని, 174 మందికి పైగా ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన ఫ్లైదుబాయ్ విమాన కెప్టెన్ స్మిత్ మచ్చర్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ఫోన్‌లో మాట్లాడారు. ప్రస్తుతం యూఏఈలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న స్మిత్ యోగక్షేమాలను ప్రధాని అడిగి తెలుసుకున్నారు.

ఆయన ధైర్యసాహసాలను కొనియాడుతూ, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రధాని నుంచి ఫోన్ కాల్ రావడంతో స్మిత్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తనకు అతిపెద్ద ఆరాధ్య దైవం, ఆదర్శప్రాయుడు ప్రధాని మోదీయేనని, ఆయనతో మాట్లాడే అవకాశం వస్తుందని కలలో కూడా ఊహించలేదని ఆనందం వ్యక్తం చేశారు. దుబాయ్ నుంచి టెల్ అవీవ్‌కు వెళ్తున్న ఫ్లైదుబాయ్ విమానంలో ఈ ఘటన చోటుచేసుకుంది. కాక్‌పిట్‌లో ఉన్న కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై తోటి పైలట్ కత్తితో దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడి కుప్పకూలినప్పటికీ, స్మిత్ అసామాన్యమైన ధైర్యాన్ని ప్రదర్శించారు. చివరి క్షణంలో కాక్‌పిట్ డోర్ లాచ్‌ను నొక్కి తలుపు తెరిచారు.
దీంతో ప్రయాణికులు వెంటనే లోపలికి ప్రవేశించి, దాడి చేస్తున్న పైలట్‌ను అదుపులోకి తీసుకున్నారు. స్మిత్ సమయస్ఫూర్తి వల్ల 9/11 తరహా పెను ప్రమాదం తప్పిందని, 174 మందికి పైగా సురక్షితంగా బయటపడ్డారని ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.
ప్రధానితో సంభాషణ సందర్భంగా స్మిత్ ఒక ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. తాను కష్ట సమయాల్లో ఉన్నప్పుడు హనుమాన్ చాలీసా పఠిస్తానని, విమానంలో దాడి జరిగినప్పుడు కూడా ప్రాణాలతో పోరాడుతూ హనుమాన్ చాలీసానే చదువుకున్నానని వివరించారు.
అనంతరం ప్రధాని మోదీ, స్మిత్ తల్లి గీతా బెన్‌తో కూడా మాట్లాడారు. భగవద్గీత విలువలు, బోధనలతో కుమారుడిని పెంచినందుకు ఆమెను అభినందించారు. స్మిత్ త్వరగా కోలుకోవడానికి అవసరమైన వైద్య సహాయంతో పాటు అన్ని విధాలుగా కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రధాని మోదీ వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు.

కరవుసీమ ఇకపై కనకసీమ



(మొదటి పేజీ తరువాయి)

అన్నమయ్య జిల్లా మదనపల్లెలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి 'రాయలసీమ హార్టికల్చర్ హబ్', 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్'లకు ఆయన శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. సాగునీరు అందిస్తే సీమ రైతులు బంగారం పండిస్తారని అన్నారు. రూ. లక్ష కోట్ల పెట్టుబడితో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, కరవు సీమ ఇకపై కనకసీమగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. 2026 అక్టోబర్ 2వ తేదీ ఈ ప్రాంత చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అదనంగా ఆరు లక్షల హెక్టార్లలో ఉద్యాన పంటలను విస్తరిస్తామని, ఈ హబ్ ద్వారా పంటల ఉత్పత్తి, ధరల స్థిరీకరణ సాధ్యమవుతుందని వివరించారు. ఎన్టీ రామారావు ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళుతున్నామని, హంద్రీనీవా లేకపోతే మదనపల్లె ప్రాంతం వలసలతో ఖాళీ అయ్యేదని గుర్తుచేశారు. మూడేళ్లలో రూ.35,000 కోట్లతో 36 ప్రాజెక్టులను పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. హంద్రీనీవా ఫేజ్-2, వెలిగొండ ఫేజ్-2, మడకశిర బ్రాంచ్ కెనాల్ విస్తరణ పనులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీని 'ఆంధ్రా బిడ్డ' అని అభివర్ణించిన చంద్రబాబు, తిరుమలకు ఉచితంగా ఎలక్ట్రిక్ బస్సులు అందించడంపై ప్రశంసించారు. పోలవరం ప్రాజెక్టు పనులు వేగంగా సాగుతున్నాయని, దాన్ని కూడా పూర్తి చేసి ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభిస్తామని తెలిపారు.

రాయలసీమ రైతుల తల రాతలు మారబోతున్నాయి: పవన్ కల్యాణ్

రాయలసీమను ప్రపంచ స్థాయి ఉద్యాన కేంద్రంగా (గ్లోబల్ హార్టికల్చర్ హబ్) తీర్చిదిద్దే ప్రాజెక్టుకు శుక్రవారం అంకురార్పణ జరిగింది. మదనపల్లెలో 'రాయలసీమ రైజింగ్' పేరుతో చేపట్టిన ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... రూ. లక్ష కోట్ల పెట్టుబడితో చేపడుతున్న ఈ ప్రాజెక్టుతో రాయలసీమ రైతుల తలరాతలు మారబోతున్నాయని, ఇది ఒక చరిత్రాత్మక ఘట్టమని అన్నారు. కష్టపడి పనిచేసే సీమ రైతులకు ప్రభుత్వం అండగా నిలిచి, సాంకేతికతను అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారని కొనియాడారు. హార్టికల్చర్ హబ్‌తో పాటు, అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేయనున్న ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు కూడా పునాదిరాయి వేశామన్నారు.
ఈ ప్రాజెక్టు ద్వారా సీమలోని కరవు పీడిత ప్రాంతాల్లో ఉద్యాన పంటల సాగును గణనీయంగా పెంచుతామని, సూక్ష్మ సేద్యం ద్వారా నీటి సంరక్షణకు పెద్దపీట వేస్తామని పవన్ తెలిపారు. రైతులు పండించే నాణ్యమైన పంటలకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ మెగా ప్రాజెక్టులతో రాయలసీమ జిల్లాల్లోని లక్షలాది మంది రైతులకు స్థిరమైన ఆర్థిక భద్రత లభిస్తుందని... ఈ ప్రాజెక్టు దేశ వ్యవసాయ రంగంలోనే ఒక రోల్ మోడల్‌గా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



సీఎం చంద్రబాబు గారూ.. 'నన్ను ఆంధ్రా బిడ్డగా భావించండి.. రాష్ట్రానికి ఏం చేయగలనో చెప్పండి': అనంత్ అంబానీ

రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీ ఆంధ్రప్రదేశ్ ప్రజల పట్ల తనకున్న అభిమానాన్ని, రాష్ట్ర అభివృద్ధికి చేయూతనివ్వాలన్న తన సంకల్పాన్ని బలంగా చాటిచెప్పారు. "నన్ను మీ ఆంధ్ర బిడ్డగా భావించండి. రాష్ట్రానికి నేనేం చేయాలో, ఏ సేవ అందించాలో మీరే మార్గనిర్దేశం చేయండి" అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఆయన వినమ్రంగా కోరారు.
గ్లోబల్ హార్టికల్చర్ హబ్, 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్' (ఐఎస్ఏ) శంకుస్థాపన కార్యక్రమంలో అనంత్ అంబానీ చేసిన ప్రసంగం సభికులను, వేదికపై ఉన్న ప్రముఖులను విశేషంగా ఆకట్టుకుంది. ఆయన ప్రసంగం ముగిసిన వెంటనే సీఎం చంద్రబాబు అనంత్‌ను ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని అభినందించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ కూడా ఆయన ప్రసంగాన్ని ప్రశంసించారు.
ఈ సందర్భంగా అనంత్ అంబానీ మాట్లాడుతూ.. రాయలసీమలో ఏర్పాటవుతున్న హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. "ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) తరహాలోనే ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ కూడా ఉన్నత ప్రమాణాలతో ఎదుగుతుంది. ఈ సంస్థ ద్వారా అన్నదాతలను వారి కమతాలకే సీఈఓలుగా మారుస్తాం. ఆంధ్రభూమి స్వర్ణభూమిగా మారడం ఖాయం" అని ఆయన అన్నారు.
ప్రధాని నరేంద్ర మోదీ కలలుగన్న 'వికసిత్ భారత్' స్వప్నాన్ని తనలాంటి యువత సాకారం చేసి చూపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.
కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంట్ల ఏర్పాటుకు దేశవ్యాప్తంగా రూ.1 లక్ష కోట్లు పెట్టుబడి పెడుతున్నట్లు వెల్లడించారు. 'కియో కృషి' ద్వారా రైతులకు జియో పూర్తి సహకారం అందిస్తుందని, 'దేశ్ సేవా-కిసాన్ సేవా' తమ నినాదమని స్పష్టం చేశారు. 'పశు సేవా హీ ప్రభు సేవా' అని తాను విశ్వసిస్తానని, 'వంతారా' ద్వారా జంతు సంరక్షణకు తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. ఏపీలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అద్భుతంగా ఉందని, అందుకే రాష్ట్రం పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షిస్తోందని కొనియాడారు.

డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా అల్పాహార పథకం

(మొదటి పేజీ తరువాయి)

మద్దతుగా జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థలు ముందుకొచ్చాయి. నాగర్‌కర్నూల్‌లో కిచెన్ ఏర్పాటుకు జున్నా సోలార్ సిస్టమ్స్ తరఫున సీఎండీ శేఖర్ రెడ్డి, సీఈఓ అనిల్ బాబు రూ. 5.17 కోట్ల చెక్కును, వికారాబాద్‌లో కిచెన్ ఏర్పాటుకు చైన్ ల్యాబ్స్ ఇండియా తరఫున ప్రతినిధి డి. సుమంత్, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్ కుమార్ రూ. 4 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి చేతుల మీదుగా హరేకృష్ణ ఫౌండేషన్‌కు అందజేశారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు అందించే ఆహారంలో కేలరీలను లెక్కించేందుకు ప్రత్యేక యాప్‌లను వినియోగించాలని సూచించారు. స్థానిక ఆహారపు అలవాట్లకు అనుగుణంగా మెనూ ఉండాలని, ఆహార నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం దీర్ఘకాలం కొనసాగేలా సెంట్రల్ కిచెన్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని ఆదేశించారు. విద్యార్థుల్లో పోషకాహారం విలువలను పెంచి, హాజరుశాతాన్ని మెరుగుపరచడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, హరేకృష్ణ ఫౌండేషన్ ప్రతినిధి సత్య గౌర చంద్రదాస్ స్వామీజీ తదితరులు పాల్గొన్నారు.

'ఎస్ఐఆర్'పై విపక్షాల భారీ ర్యాలీ


• జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్







మీడియాతో మాట్లాడుతున్న నేతలు



వినూత్న పద్ధతిలో నిరసన

అనంతపురం, అక్టోబర్ 2(నేటి మినిట్ టు మినిట్): ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)లో అవకతవకలు జరిగాయంటూ ఆరోపిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ అనంతపురంలో వామపక్షాలు, వైఎస్సార్సీపీ, నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కృష్ణ కళామందిర్ నుంచి టవర్ క్లాక్ సర్కిల్ మీదుగా మహాత్మా గాంధీ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది.సీపీఐ రాష్ట్ర నాయకుడు జగదీశ్ మాట్లాడుతూ ఎన్నికల వ్యవస్థ నిష్పక్షపాతంగా పనిచేయాలని కోరారు. జ్ఞానేశ్ కుమార్ బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. సీపీఎం నాయకుడు ఓబుల కొండారెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితా నుంచి పెద్ద సంఖ్యలో పేర్లు తొలగిస్తున్నారని ఆరోపిస్తూ, ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉందన్నారు.నేషనల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాదా గాంధీ, వైఎస్సార్సీపీ నాయకుడు సోమశేఖర్ కూడా ఎన్నికల కమిషన్ స్వయం ప్రతిపత్తి, ఓటర్ల జాబితా సవరణపై తమ ఆందోళనలను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఎస్ఐఆర్‌పై దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీల మధ్య వివాదం కొనసాగుతోంది. ఎన్నికల సంఘం మాత్రం తన ప్రక్రియలు చట్టబద్ధంగానే కొనసాగుతున్నాయని చెబుతోంది.

ఘనంగా శ్రీ నల్లలమ్మ అమ్మవారి ఒడిబియ్యం కార్యక్రమం

• 28వ శుక్రవారం పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు





అనంతపురం, అక్టోబర్ 2(నేటి మినిట్ టు మినిట్): అనంతపురం నగరంలోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సమీపంలో వెలసిన గ్రామదేవత శ్రీ నల్లలమ్మ అమ్మవారి ఆలయంలో సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 54 శుక్రవారాల ఒడిబియ్యం కార్యక్రమం 28వ శుక్రవారం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లలితా సహస్రనామ పారాయణంతో పాటు నిమ్మకాయ దీపాలు, ఖడ్గమాల, మణిదీప వర్ణన, కనకధార స్తోత్రం తదితర పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.భాద్రపద మాసం మూడవ శుక్రవారం సందర్భంగా శ్రీ నల్లలమ్మ అమ్మవారికి మహిళలు పెద్ద ఎత్తున ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది.54 వారాల పాటు కొనసాగనున్న ఈ కార్యక్రమానికి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయికుమార్ మాతృమూర్తి శ్రీమతి రుక్మిణి ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు.కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాకర్తలు రుక్మిణి, శ్వేత, శ్యామల, ప్రసన్న, పల్లవితో పాటు సాయి ట్రస్ట్ బృందం సభ్యులు రాఘవేంద్ర తదితరులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

'మా స్థలం ఎలా కొంటావు?'.. డాక్టర్‌పై దాడికి యత్నించారంటూ ఫిర్యాదు

రోగుల వేషంలో వచ్చి.. డాక్టర్‌కు బెదిరింపులా?

చికిత్స చేసే క్లినిక్‌లోనే బెదిరింపుల కలకలం


పది మంది వచ్చారు.. డాక్టర్‌ను చుట్టుముట్టారంటూ ఫిర్యాదు

పోలీసులు వచ్చేలోపే పరార్..

డాక్టర్ ఫిర్యాదుతో కేసు మలుపు?

క్లినిక్‌లోకి వెళ్లి బెదిరింపులు..

టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు




From
Dr. K. Jagan Mohan Reddy
Senior Neuro Surgeon
Sri Venkateswara Clinic
Opp: State Bank of India
Ananthapur

Ananthapur
30.09.2026

To
The Circle Inspector of Police
II Town Police Station
Ananthapur.

Sub: - Attack on me by Muralikrishna and 10 members sitting in my clinic as patients and suddenly attacked- regarding

While I was attending to my patients in my clinic from 10.00 AM, suddenly a group of 10 persons sitting my ante chamber as patients headed by Murali Krishna from Gandlparthy and one Krishna Reddy, Rudrampeta and other 8 members whose names I am not aware, threatened my assistant outside my chambers and forcibly entered my chamber menacingly to attack me. When I asked why they have illegally trespassed into my chambers, they asked me as to how I could buy 15 cents in Kakkalapalli Village in Sy.No. 135-13, in which they allege to have rights. I stated to them that I have obtained legal advice and after satisfying of title I purchased it on 03.07.2026. I asked them they have no business to come to Doctors clinic as patients where we attend to patients and asked them to leave and take recourse to law if they have genuine grievance. There upon all of them got enraged threatened to destroy my clinic and also threatened the patients to leave. The verbal foul language against me and my wife Dr Sridevi who runs clinic in first floor and threatened to harm me personally and my family members became pronounced in their shouting. Then the patients waiting for me took hold of the 10 members who made dirty attack on me and they were pulled out from my clinic. While going all of them threatened me that they attack me every day and



have ruling party leaders support and cannot pluck their hairs inspite of complaints to police.

I immediately made a call to you and you were kind enough to send the police personally to apprehend them but the 10 members including their leaders upon seeing your jeep vanished from scene of offence two or three of my patients who were there helped me from the onslaught of the group who have come up for under the guise medical check up only to attack me and my wife.

I therefore make a fervent appeal to you, to apprehend the ten persons who attempted to attack me and my wife as patients and punish them severely as they have also violated the protection to doctor from the patients who behave like criminals according to law.

Thanking you sir

your's faithfully
30.09.2026
cell- 98492 32376
Aadhar no:
2517 0562 7918

అనంతపురం, అక్టోబర్ 2(నేటి మినిట్ టు మినిట్): భూ వివాదానికి సంబంధించి అనంతపురం నగరంలోని న్యూరో ఫిజీషియన్ డాక్టర్ జగన్మోహన్ రెడ్డిపై కొందరు వ్యక్తులు క్లినిక్‌లోకి చొరబడి దాడికి యత్నించి బెదిరింపులకు పాల్పడ్డారని ఆయన టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రోగుల మాదిరిగా వచ్చిన సుమారు పది మంది తన క్లినిక్‌లోకి ప్రవేశించి రుద్రంపేట సమీపంలోని భూమిని ఎలా రిజిస్టర్ చేసుకున్నారంటూ ప్రశ్నిస్తూ హంగామా చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.డాక్టర్ జగన్మోహన్ రెడ్డి ఫిర్యాదు ప్రకారం.. తాను క్లినిక్‌లో రోగులకు వైద్యం అందిస్తున్న సమయంలో గాండ్లపర్తికి చెందిన మురళీకృష్ణ, కృష్ణారెడ్డి, రుద్రంపేటకు చెందిన వ్యక్తితో పాటు మరో ఎనిమిది మంది రోగుల మాదిరిగా క్లినిక్‌లోకి వచ్చారని తెలిపారు. తన సహాయకుడిని బెదిరించి తన గదిలోకి బలవంతంగా ప్రవేశించారని పేర్కొన్నారు.కక్కలపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 135-13లో 15 సెంట్ల భూమిపై తమకు హక్కులు ఉన్నాయని చెబుతూ, ఆ స్థలాన్ని తాను ఎలా కొనుగోలు చేశానంటూ వారు ప్రశ్నించారని డాక్టర్ తెలిపారు. యాజమాన్య హక్కులపై న్యాయ సలహా తీసుకున్న అనంతరం 2026 జూలై 3న ఆ భూమిని కొనుగోలు చేసినట్లు వారికి వివరించానని ఫిర్యాదులో పేర్కొన్నారు.అయితే వారు ఆగ్రహానికి గురై క్లినిక్‌ను ధ్వంసం చేస్తామని, రోగులను బయటకు పంపాలని బెదిరించారని ఆరోపించారు. తన భార్య డాక్టర్ శ్రీదేవిని, తనను అసభ్య పదజాలంతో దూషిస్తూ తమకు, కుటుంబ సభ్యులకు వ్యక్తిగతంగా హాని చేస్తామని బెదిరించారని పేర్కొన్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో క్లినిక్‌లో ఉన్న కొందరు రోగులు వారిని బయటకు పంపించారని తెలిపారు.వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు క్లినిక్ వద్దకు చేరుకునేలోపే సదరు వ్యక్తులు అక్కడి నుంచి వెళ్లిపోయారని డాక్టర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తనపై, తన భార్యపై దాడికి యత్నించిన వారిపై చర్యలు తీసుకుని రక్షణ కల్పించాలని ఆయన పోలీసులను కోరారు. ఈ ఘటనపై టూటౌన్ పోలీసులు ఫిర్యాదును స్వీకరించి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

చీనీ తోటలకు ట్యాంకర్లతో నీరు

• సాగునీటి కొరత నేపథ్యంలో ట్యాంకర్ల ద్వారా ప్రత్యామ్నాయ నీటి వసతి

• ఒక్కో ట్యాంకర్‌కు రూ.800 చెల్లించేలా చర్యలు

• కలెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చిన మంత్రీ సత్య కుమార్ యాదవ్



ధర్మవరం, అక్టోబర్ 2(నేటి మినిట్ టు మినిట్): సాగునీటి కొరతతో ఎండిపోయే పరిస్థితిలో ఉన్న చీనీ తోటలు, ఇతర హార్టికల్చర్ పంటలను కాపాడేందుకు ప్రత్యామ్నాయ నీటి వసతి కల్పించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌ను ఆదేశించారు. రైతులు సొంతంగా వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసుకుంటే ఒక్కో ట్యాంకర్‌కు రూ.800 చొప్పున చెల్లించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.చీనీతోటలకు కీలక సమయంలో నీరు అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని మంత్రి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. హార్టికల్చర్ అధికారులతో సమన్వయం చేసుకుని తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ట్యాంకర్లకు సంబంధించిన అర్హతలు, చెల్లింపుల విధానంపై రెండు మూడు రోజుల్లో అధికారికంగా ప్రొసీడింగ్స్ జారీ చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

'గ్రీన్‌ఫీల్డ్ 'హైవే నిర్మాణంలో 'గిన్నిస్ రికార్డు '

పుట్టపర్తి అభివృద్ధికి గ్రీన్‌ఫీల్డ్ హైవే మహా వరం

గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో గిన్నిస్ రికార్డు

24 గంటల్లో 28.95 లేన్ కిలోమీటర్లు.. గిన్నిస్ రికార్డు

గిన్నిస్ రికార్డు సాధించిన రాజ్‌పత్ ఇన్‌ఫ్రా

పుట్టపర్తి గడ్డపై హైవే నిర్మాణంలో ప్రపంచ రికార్డు

గిన్నిస్ రికార్డు షీల్డ్‌ను పల్లె సింధూరకు అందజేసిన రాజ్‌పత్ ఇన్‌ఫ్రా

సత్యసాయి జిల్లాకు గర్వకారణం.. గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో గిన్నిస్ రికార్డు

బెంగళూరువిజయవాడ హైవే నిర్మాణంలో అరుదైన ఘనత

హైవే నిర్మాణంలో రికార్డు వేగం.. రాజ్‌పత్ ఇన్‌ఫ్రాకు గిన్నిస్ గుర్తింపు

పుట్టపర్తి అభివృద్ధికి కొత్త రహదారి.. గ్రీన్‌ఫీల్డ్ హైవేతో ప్రగతికి బాట

రాజ్‌పత్ ఇన్‌ఫ్రాకు ఎమ్మెల్యే పల్లె సింధూర అభినందనలు

హైవే నిర్మాణంలో ప్రపంచ రికార్డు.. పల్లె సింధూరకు గిన్నిస్ షీల్డ్

10,675 మెట్రిక్ టన్నుల మెటీరియల్‌తో 24 గంటల్లో రికార్డు

గ్రీన్‌ఫీల్డ్ హైవేతో పుట్టపర్తి ప్రాంతానికి అభివృద్ధి పరుగులు

పుట్టపర్తి అభివృద్ధికి గ్రీన్‌ఫీల్డ్ హైవే మహా వరం

24 గంటల్లో 28.95 లేన్ కిలోమీటర్ల బిటుమినస్ కాంక్రీట్.. రాజ్‌పత్ ఇన్‌ఫ్రాకు గిన్నిస్ రికార్డు



పుట్టపర్తి, అక్టోబర్ 2(నేటి మినిట్ టు మినిట్): సత్యసాయి జిల్లా పరిధిలోని సాదర్లపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న ఎన్‌హెచ్-544జీ బెంగళూరువిజయవాడ గ్రీన్‌ఫీల్డ్ హైవే పనుల్లో పుణెకు చెందిన రాజ్‌పత్ ఇన్‌ఫ్రా సంస్థ గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డిని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.సాదర్లపల్లి వద్ద హైవే నిర్మాణ పనుల్లో 24 గంటల్లో 28.95 లేన్ కిలోమీటర్ల మేర బిటుమినస్ కాంక్రీట్ పనులు పూర్తి చేసి, 10,675 మెట్రిక్ టన్నుల మెటీరియల్‌ను వినియోగించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ ఘనతకు గుర్తుగా అందుకున్న గిన్నిస్ వరల్డ్ రికార్డు షీల్డ్‌ను ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డికి సంస్థ ప్రతినిధులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో రాజ్‌పత్ ఇన్‌ఫ్రా సంస్థ గిన్నిస్ రికార్డు సాధించడం సత్యసాయి జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిందన్నారు. రికార్డు సాధనలో భాగస్వాములైన సంస్థ యాజమాన్యం, ఇంజినీర్లు, సాంకేతిక సిబ్బంది, కార్మికులను అభినందించారు. బెంగళూరువిజయవాడ గ్రీన్‌ఫీల్డ్ హైవే పూర్తయితే ఈ ప్రాంతంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు పారిశ్రామిక, వాణిజ్య, పర్యాటక రంగాల అభివృద్ధికి దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు.కార్యక్రమంలో రాజ్‌పత్ ఇన్‌ఫ్రా సంస్థ ప్రతినిధులు, ఇంజినీర్లు, అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

‘ మొద్దులు నరికినా.. అధికారులు మొద్దు నిద్రలోనా...? ‘

చెట్లు నరికారు.. అధికారులు నిద్రపోయారు

మొద్దులు మిగిలాయి.. పచ్చదనం మాయమైంది

పార్కులో చెట్ల వేట.. పట్టించుకోని అధికారులు?

చెట్లను నరికితే చోద్యం చూస్తారా?

చెట్ల పంచాయితీ పోలీస్‌స్టేషన్‌కు

చెట్లను నరికిన వారెవరు? కలప వెళ్లిందెక్కడికి?

పచ్చదనంపై గొడ్డలి వేట..

అధికారులపై స్థానికుల ఆగ్రహం

చెట్లు నరికితే ప్రశ్నించకూడదా?

చెట్లకు రక్షణేదీ.. అధికారుల పర్యవేక్షణేదీ?

పార్కుల్లో చెట్ల వేట.. ‘పచ్చదనం’కు ప్రమాదం

చెట్లను నరికారు.. ప్రశ్నిస్తే కేసులా?

కలపకు కాసుల వేట.. చెట్లకు గొడ్డలి వేట

పార్కులో యంత్రాలతో చెట్ల తొలగింపు..

కలప తరలింపుపై అనుమానాలు

ప్రశ్నించిన పర్యావరణ ప్రేమికుడిపై దూషణలు,

దాడికి యత్నించారంటూ ఆరోపణలు

అటవీశాఖ తీరుపై స్థానికుల ఆగ్రహం





అనంతపురం, అక్టోబర్ 2(నేటి మినిట్ టు మినిట్): అనంతపురం నగరంలోని ఓ పార్కులో చెట్ల నరికివేత వ్యవహారం వివాదాస్పదంగా మారింది. పార్కులోని చెట్లను యంత్రాలతో నరికివేసి కలపను తరలించారంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. చెట్ల నరికివేతపై ప్రశ్నించిన వ్యక్తిపై కొందరు దూషణలకు దిగడంతో పాటు దాడికి ప్రయత్నించారంటూ ఆరోపణలు రావడంతో వ్యవహారం పోలీస్‌స్టేషన్ వరకు వెళ్లినట్లు సమాచారం.స్థానికుల కథనం ప్రకారం.. పార్కులో ఉన్న చెట్లను భారీ యంత్రాలతో నరికివేసినట్లు చెబుతున్నారు. చెట్లను ఎందుకు నరికారు? ఎవరి అనుమతితో నరికారు? నరికిన కలపను ఎక్కడికి తరలించారు? అనే అంశాలపై సంబంధిత అధికారులు విచారణ చేయాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.**మొద్దులు నరికినా..**

అధికారులు మొద్దు నిద్రలోనా? పార్కుల్లో చెట్లు నరికివేస్తున్నా అటవీశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ బాధ్యత కలిగిన అధికారులు కనీసం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, చెట్ల నరికివేతకు అనుమతులు ఉన్నాయా లేదా అన్నది నిర్ధారించాలని వారు కోరుతున్నారు.చెట్ల కలపకు విలువ ఉండటంతో అనుమతులు లేకుండా నరికివేత జరిగితే వాటిని అడ్డుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. నగరంలో ఇప్పటికే పచ్చదనం తగ్గుతున్న పరిస్థితుల్లో పార్కుల్లోని చెట్లను కూడా తొలగిస్తే భవిష్యత్తులో పిల్లలకు ఆడుకునేందుకు, ప్రజలకు ఆహ్లాదం పొందేందుకు పార్కులు ఎలా మిగులుతాయని ప్రశ్నిస్తున్నారు. **ప్రశ్నిస్తే దూషణలా?** చెట్ల నరికివేతను చూసిన ఓ పర్యావరణ ప్రేమికుడు అక్కడికి వెళ్లి ప్రశ్నించగా, కొందరు తనపై అసభ్య పదజాలంతో దూషించడంతో పాటు దాడికి ప్రయత్నించారని బాధితుడు ఆరోపించినట్లు సమాచారం. ప్రభుత్వ అధికారిగా ఉన్న ఓ వ్యక్తి స్థానికులను తనపైకి ఉసిగొల్పినట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి.చెట్లను నరికివేస్తున్న విషయాన్ని ప్రశ్నించిన వ్యక్తిపైనే కేసు నమోదైనట్లు స్థానికులు చెబుతున్నారు. దీంతో అక్రమంగా చెట్లు నరికివేతపై ప్రశ్నిస్తే ఫిర్యాదు చేసిన వ్యక్తినే ఇబ్బందులకు గురిచేయడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు.**వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు చేరిన చెట్ల పంచాయితీ..?** చెట్ల నరికివేతను ప్రశ్నించిన యువకుడిపై కొందరు దూషణలకు పాల్పడి, దాడికి ప్రయత్నించారంటూ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. దీంతో పార్కులో చెట్ల నరికివేత వ్యవహారం పోలీస్‌స్టేషన్‌కు చేరినట్లయింది.**‘అధికారులకు వాటా ఉందా?’** చెట్లు నరికివేస్తున్నా అధికారులు స్పందించకపోవడంపై స్థానికులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వెనుక ఏమైనా కారణాలు ఉన్నాయా? నరికిన కలప ఎక్కడికి వెళ్తోంది? దాని విలువ ఎంత? అనుమతులు లేకుండా చెట్లు నరికితే బాధ్యులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు.అయితే అధికారులకు వాటా ఉందన్న ఆరోపణలకు ఆధారాలు వెల్లడికాలేదు. ఈ అంశంపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.**అనంతపురం పచ్చదనంపై ప్రమాద ఘంటికలు** పార్కులు, ప్రభుత్వ స్థలాల్లోని చెట్లను పరిరక్షించాల్సిన బాధ్యత సంబంధిత శాఖలపై ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. చెట్ల నరికివేతపై వచ్చిన ఆరోపణలపై అటవీశాఖ, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా విచారణ చేసి, అనుమతులు లేకుండా నరికివేత జరిగిందని తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.చెట్లు నరికివేతపై ఫిర్యాదు చేస్తే అసభ్యంగా దూషణలు అన్న ప్రశ్న ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

‘ బంగారం వస్తుందనుకుంటే.. బాకీలే మిగిలాయా ‘

తక్కువ ధరకే బంగారం అంటూ మోసం చేశారంటూ బాధితుల ఆవేదన

రూరల్ పోలీస్ స్టేషన్‌కు చేరిన బాధితులు.. పరిధిలోని స్టేషన్లలో ఫిర్యాదు చేసుకోవాలన్న సీఐ

బంగారం పేరుతో మోసం చేశారంటూ బాధితుల ఫిర్యాదు

తక్కువ ధరకే బంగారం అంటూ ముంచేశారంటూ ఆరోపణలు

బాధితుల ఫిర్యాదుపై పోలీసుల సమాధానంతో కంగుతిన్న బాధితులు

మూడు రాష్ట్రాల్లో మోసాలకు పాల్పడ్డారంటూ మహిళపై ఆరోపణలు

బంగారం మోసం.. న్యాయం కోసం పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కిన బాధితులు

ఫిర్యాదు చేసేందుకు వస్తే.. పరిధిలోని స్టేషన్‌కు వెళ్లాలన్న సమాధానం

బంగారం పేరుతో మోసం.. న్యాయం కోసం బాధితుల గోడు

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు.. స్పందనపై బాధితుల అసంతృప్తి

బాధితుల గోడు.. పోలీసుల సమాధానంతో నిరాశ

బంగారం మోసం.. బాధితులకు పోలీసుల ‘పరిధి’ పాఠం

మోసపోయాం సార్.. న్యాయం చేయండి! ‘మీ పరిధి చూసుకోండి’

బంగారం పోయింది.. స్టేషన్ చుట్టూ పరిధుల పంచాయితీ

మోసం ఒకటే.. కేసుకు మాత్రం ఎవరి పరిధి?

బాధితులు గుమ్మం తొక్కితే.. ‘మీ స్టేషన్ చూసుకోండి’

బంగారం ఆశ చూపి బోల్తా.. ఫిర్యాదుకు పరిధి అడ్డంకి?


డబ్బులు పోయాయి.. ఫిర్యాదు ఎక్కడ చేయాలో తెలియని బాధితులు

మోసగాళ్లకు దారి సాఫీ.. బాధితులకు ‘పరిధి’ చుక్కలు

బంగారం మోసం కంటే ‘పరిధి’ సమాధానమే షాక్

న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌కు.. పరిధి చూపించి పంపించారంటూ బాధితుల ఆవేదన





ఇలాంటి స్క్రీన్ షాట్స్ వందల సంఖ్యలో...



పోలీస్ స్టేషన్లో మీడియాతో మాట్లాడుతున్న బాధితులు



రూరల్ పోలీస్ స్టేషన్లో భారీగా
దుబాయ్ బంగారం స్కాం బాధితులు

అనంతపురం, అక్టోబర్ 2(నేటి మినిట్ టు మినిట్): దుబాయ్ నుంచి తక్కువ ధరకే బంగారం తీసుకొచ్చి ఇస్తామంటూ ఆశ చూపి తమ నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసి మోసం చేశారంటూ ఓ మహిళపై సుమారు 100 మంది బాధితులు ఆరోపించారు. బంగారం వస్తుందనే నమ్మకంతో అప్పులు చేసి, కొందరు తమ వద్ద ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టి మరీ డబ్బులు సమకూర్చుకున్నామని బాధిత మహిళలు కన్నీరుమున్నీరయ్యారు. **లక్షకు ఐదు తులాలంటూ..**బాధితుల కథనం ప్రకారం.. దుబాయ్‌లో తక్కువ ధరకే బంగారం లభిస్తుందని, రూ.లక్షకు ఐదు తులాల బంగారం అందిస్తామని చెప్పి మహిళ పలువురిని ఆకర్షించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ మాటలు నమ్మిన పలువురు ఆమెకు డబ్బులు చెల్లించినట్లు తెలిపారు. అయితే బంగారం అందకపోవడంతో పాటు చెల్లించిన నగదు కూడా తిరిగి ఇవ్వకపోవడంతో తాము తీవ్రంగా నష్టపోయామని బాధితులు వాపోయారు.**మూడు నెలలుగా ఆచూకీ కోసం..**తమ డబ్బులు తీసుకున్న తర్వాత సుమారు మూడు నెలలుగా మహిళ అందుబాటులో లేకుండా పోయిందని బాధితులు తెలిపారు. ఆమె కోసం పలుచోట్ల వెతికామని, చివరకు స్థానికులు ఆమెను గుర్తించి పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి అప్పగించినట్లు చెప్పారు. **పోలీస్‌స్టేషన్ వద్ద బాధితుల కన్నీళ్లు** మహిళను పోలీసులకు అప్పగించిన అనంతరం తమ గోడును చెప్పుకునేందుకు రూరల్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చినట్లు బాధితులు తెలిపారు. తాము మోసపోయిన విషయంపై ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా, తమ పరిధిలోని పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదు చేసుకోవాలని సీఐ లిశ్రీకాంత్ యాదవ్‌లి సూచించినట్లు బాధితులు ఆరోపించారు. ఈ సమాధానంతో తాము మరింత ఆందోళనకు గురయ్యామని చెప్పారు. **‘మా బాధ ఎవరికి చెప్పుకోవాలి?’** నిందితురాలిని తామే గుర్తించి పోలీసులకు అప్పగించినప్పటికీ తమ ఫిర్యాదుపై స్పష్టమైన చర్యలు తీసుకోలేదని బాధితులు ఆరోపించారు. ఏ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాలో తెలియక తాము అయోమయానికి గురయ్యామని, చివరకు మీడియాను ఆశ్రయించాల్సి వచ్చిందని తెలిపారు. తమకు న్యాయం చేసి, పోయిన డబ్బులను తిరిగి ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. **కానిస్టేబుల్ పాత్రపైనా ఆరోపణలు** ఈ వ్యవహారంలో మహిళకు బంధువైన ఓ ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ పాత్ర కూడా ఉందని బాధితులు ఆరోపించారు. విధుల్లో ఉన్న సమయంలో మోసానికి పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో సదరు కానిస్టేబుల్‌ను సర్వీసు నుంచి తొలగించినట్లు వారు పేర్కొన్నారు. అయితే తనకు ఉన్న పరిచయాలు, గత సర్వీసును ఉపయోగించుకుని పలువురితో ఫోన్‌లో మాట్లాడి బంగారం వ్యాపారంపై నమ్మకం కల్పించారని ఆరోపించారు. **ఆశగా పెట్టుకున్న బంగారం.. ఆవేదనగా మారిందా?** బంగారం వ్యాపారం ద్వారా లాభాలు వస్తాయనే ఆశతో పలువురు మహిళలు తమ వద్ద ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టి మరింత నగదు సమకూర్చుకున్నారని బాధితులు తెలిపారు. ఇప్పుడు బంగారం రాక, పెట్టిన డబ్బులు తిరిగి అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కన్నీరుమున్నీరయ్యారు.మూడు రాష్ట్రాలకు చెందిన పలువురు ఈ వ్యవహారంలో బాధితులుగా ఉన్నట్లు వారు చెబుతున్నారు. తమకు జరిగిన నష్టంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు తమ డబ్బులు తిరిగి ఇప్పించాలని బాధితులు పోలీసులను కోరుతున్నారు.

M/S SUNIL PUBLICATIONSPrinting Press (Name & Address)PrinterM/S SUNIL PUBLICATIONS D.NO.: 28-5-782,
HOUSING BOARD COLONY, REVENUE WARD NO. 28, ANANTAPUR., ANDHRA PRADESH - 515001.